ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 12.06.2026 సమయం:13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక సమృద్ధి సాధించాలని మంత్రి సీతక్క సూచించారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనా విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
3. రాష్ట్రంలో ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, భద్రత, సమాన అవకాశాలు అందేలా చూసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
4. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో పలు జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత కొనసాగే అవకాశం ఉండగా, మరికొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురవచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

-------------------------------

**ములుగు-సీతక్క**

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయల వరకు పెంచిందని  దనసరి అనసూయ సీతక్క సీతక్క తెలిపారు. ఈ నిధులతో మహిళా సంఘాలు సొంతంగా వ్యాపారాలు, దుకాణాలు, గోదాములు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామ పరిధిలో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను మంత్రి ఈ ఉదయం జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన

ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని, గ్రామస్థుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**(సౌంట్ బైట్ సీతక్క)**

**(పీటీసీ, ములుగు)**

--------------------------------

టిఫిన్ బైఠక్ -బండి సంజయ్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన 12 ఏళ్ల పాలనా విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన 'టిఫిన్ బైఠక్' కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వ ప్రగతి వివరాలతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను రాజకీయాలకు అతీతంగా శుభ్రం చేయాలని సూచించారు.

**(పిటిసి, కరీంనగర్)**

--------------------------------

బాల కార్మికులు దినోత్సవం-సీఎం

రాష్ట్రంలో ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, భద్రత, ఆరోగ్యకరమైన వాతావరణం, సమాన అవకాశాలు అందేలా చూసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రోజు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సమాజంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.

**(డెస్క్)**

------------------------------------

బాల కార్మికులు- మహబూబాబాద్

బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ నాగవాణి మాట్లాడుతూ.. ప్రతి చిన్నారికి విద్య, ఆరోగ్యం, రక్షణతో పాటు ఆనందకరమైన బాల్యాన్ని పొందే ప్రాథమిక హక్కు ఉందని స్పష్టం చేశారు.

**(సౌండ్ బైట్ నాగమణి)**

**(పీటీసీ, మహబూబాబాద్)**

------------------------------

నల్లగొండ-బాల కార్మికులు

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రభుత్వం ఆపరేషన్ స్మైల్ వంటి కార్యక్రమాలు నల్లగొండ జిల్లాలో సత్ఫలితాలిస్తున్నాయి. బాల కార్మికులను గుర్తించేందుకు అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకునే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**(పీటీసీ, నల్లగొండ)**

----------------------------

సీఎం-ప్రధాని

రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. నిన్న న్యూఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం అనంతరం ప్రధానితో సమాశమైన ముఖ్యమంత్రి.. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–2 కింద 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల విస్తరణకు 38 వేల 595 కోట్ల ప్రతిపాదనలను సమర్పిస్తూ, దీనిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు.

(డెస్క్)

------------------------------

**యోగా –ఖమ్మం**

ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో యోగ శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఈ రోజు ఉదయం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో సాధకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా శిక్షకుడు కోదండరావు ఆకాశవాణి తో మాట్లాడుతూ...

**(సౌండ్ బైట్.. యోగా శిక్షకుడు కోదండరావు)**

**(PTC, khammam)**

------------------------------

**యోగ అవగాహన -కరీంనగర్**

ఈ నెల21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ లోని ఆయుష్ విభాగం ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారులు, వృద్ధులకు యోగ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆయుష్ ఆసుపత్రి యోగ శిక్షకుడు రాజ మొగిలి ఆకాశవాణి తో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలన్నారు.

**(సౌంట్ బైట్ రాజ మొగిలి)**

**(పీటీసీ, కరీంనగర్ )**

----------------------------------

పీఎం 12 ఏళ్లు-సిరిసిల్ల బైట్

భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకోవడం సంతోషం గా ఉందని , రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన పొన్నం శ్రీనివాస్ అన్నారు. ఈ 12 సంవత్సరాల కాలంలో డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా,

స్వచ్ఛ భారత్  వంటి పథకాలు  ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఆకాశవాణితో తెలిపారు.

**(సౌండ్ బైట్  పొన్నం శ్రీనివాస్)**

**(పీటీసీ, రాజన్న సిరిసిల్ల జిల్లా)**

-------------------------------

**నల్లగొండ-సీఎం సభ ఏర్పాట్లు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 17వ తేదీన నల్గొండ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ఇతర శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ నల్గొండ జిల్లా కనగల్ మండలంలో సభా స్థలి, పార్కింగ్ స్థలాలను స్వయంగా పరిశీలించారు.

**(పీటీసీ, నల్లగొండ)**

----------------------------

సిరిసిల్ల-కళాశాల

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండెపల్లిలోని ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో ప్రవేశాల దరఖాస్తు గడువును ఈనెల 30 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ ఎస్. కవిత తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**(పీటీసీ, సిరిసిల్ల)**

-------------------------

రేపు విద్యుత్ అదాలత్

ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ టౌన్ సబ్ డివిజన్ పరిధిలోని బూరుగూడ విద్యుత్ ఉప కేంద్రంలో రేపు ఉదయం పదిన్నర నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ ఏడిఈ రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

**(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)**

---------------------------

ఆసిఫాబాద్ గాలివాన

ఆసిఫాబాద్ జిల్లాలో  గత రెండు రోజుల నుంచి ఈదురు గాలలతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. భారీ గాలుల వల్ల చింతలమాలపల్లి మండలంలోని పంగిడిమాధర, గిన్నదరి గ్రామాలతో పాటు ఆసిఫాబాద్ మండలంలోని వాగుదాం గ్రామంలో ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. జిల్లా కేంద్రం నుంచి తిర్యాని వెళ్లే దారిలో చెట్లు విరిగిపడడంతో అధికారులు వాటిని తొలగించారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

--------------------------------

వాతావరణం

రాష్ట్రంలో రాబోయే రోజుల్లో పలు జిల్లాల్లో వడగాల్పుల తీవ్రత కొనసాగే అవకాశం ఉండగా, మరికొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురవచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలలో అక్కడక్కడ వడగాల్పులు వీచే పరిస్థితులు ఉన్నాయని పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది. మరోవైపు మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**(డెస్క్)**

---------------------------

నల్లగొండ- వర్షం

నైరుతి రుతుపవనాల ప్రభావంతో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిన్న సాయంత్రం నుంచి ఈ ఉదయం వరకు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి.  ఈ తెల్లవారుజామున నల్లగొండలో  ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

నాగార్జున సాగర్, హాలియా ప్రాంతాలలో  గాలి వర్షం కారణంగా గంటాన్నరకు పైగా  విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

**(పీటీసీ నల్లగొండ జిల్లా)**

------------------------------

**ఆరోగ్య శాఖ బదిలీలు**

రాష్ట్ర ఆరోగ్యశాఖలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారీ బదిలీల ప్రక్రియలో విజయవంతంగా ముగిసిందని ఆ శాఖ ప్రకటించింది. ప్రభుత్వ వైద్య సంస్థల్లో రోగులకు సేవల పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఉద్యోగులను బదిలీ చేసినట్టు తెలిపింది. ఇందులో అత్యధికంగా పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ పరిధిలోనే 2 వేల 258 మంది బదిలీ అయ్యారు

**(డెస్క్)**

-----------------------------